శాస్త్ర సాంకేతిక రంగానికి గణితం గొప్పవరం

● కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి



సదస్సులో మాట్లాడుతున్న రిజిస్ట్రార్ మల్లారెడ్డి

కేయూ క్యాంపస్: శాస్త్ర, సాంకేతిక రంగానికి గణితం గొప్పవరం లాంటిదని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి అన్నారు. కాకతీయ యూనివర్సిటీలోని గణిత విభాగం ఆధ్వర్యంలో గణితానికి సంబంధించిన లీనియర్ ఆల్జీబ్రా, పాక్షిక అవకలన సమీకరణాలు అనే అంశాలపై శనివారం సదస్సు జరిగింది. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు అవసరం అని అన్నారు. వరంగల్ నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ వైఎన్.రెడ్డి, ప్రొఫెసర్ ఎస్ఎస్‌వీఎన్.శర్మ మాట్లాడుతూ ఆర్టిఫీషియన్ ఇంటలిజెన్స్, అల్జీబ్రా సమీకరణాల గురించి వివరించారు. సదస్సులో యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేషలాల్, సదస్సు కన్వీనర్ డాక్టర్ భారవి శర్మ, ప్రొఫెసర్ డాక్టర్ ఎల్‌పీ.రాజ్‌కుమార్, డాక్టర్ తిరుమలాదేవి, డాక్టర్ సోమయ్య, డాక్టర్ సౌజన్య, డాక్టర్ నాగయ్య, రవికుమార్, మంజుల, శ్రీలక్ష్మి పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ సావుల సురేష్‌కుమార్ కుటుంబాన్ని ఆదుకుంటామని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి అన్నారు. సురేష్ సంతాపసభను యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీ తరపున ఆర్థిక సహకారం అందించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి, కేయూ పాలకమండలి సభ్యుడు డాక్టర్ చిర్ర రాజు, కేయూ హాస్టళ్ల డైరెక్టర్ ప్రొఫెసర్ రాజ్‌కుమార్, యూనివర్సిటీ కాంట్రాక్టు అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లోని కాంట్రాక్టు అధ్యాపకుల సహకారంతో రూ.లక్ష 25వేల విలువగల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు.

జమిలి ఎన్నికలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

● సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.శ్రీనివాస్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రావు

న్యూశాయంపేట: జమిలి ఎన్నికలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని సీపీఐ రాష్ట సహాయ కార్యదర్శి టి.శ్రీనివాస్‌రావు అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా సమితి సమావేశం ఆదిరి శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా శ్రీనివాస్‌రావు హాజరై మాట్లాడుతూ బీజేపీ నోట జమిలి ఎన్నికల మాట వినబడుతోందని, పెట్టుబడిదారుల ప్రయోజనం కోసమే జమిలి ఎన్నికలు తీసుకురావాలని యత్నిస్తోందని విమర్శించారు. జమిలీ ఎన్నికలు దేశంలో సాధ్య కాదని తేల్చిచెప్పారు. రాష్ట్రాల హక్కులను పూర్తిగా అణిచి వేసేందుకే కేంద్రం జమిలి పాట అందుకుందని ఆరోపించారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు అవుతున్న సందర్భంగా శత దినోత్సవాలను ఏడాదిపాటు నిర్వహించుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, నాయకులు ఎస్.జ్యోతి, టి.భిక్షపతి, సంతోష్, ఓదేలు, రాజు, రమాదేవి, రాజమౌళి, సదానందం, శంకర్‌నాయక్, రవి, వెంకట్‌రమణ, దీన, సారంగపాణి, శ్యాంసుందర్‌రెడ్డి, నరసయ్య, ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ధర్నా



ధర్నా చేస్తున్న నాయకులు, విద్యార్థులు

విద్యారణ్యపురి: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు స్టాలిన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు రాక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. అనంతరం సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జస్వంత్, రాకేష్‌రెడ్డి, గణేష్, అభిషేక్, సాయిసందీప్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మార్కెట్‌లో కంటి వైద్యశిబిరం



వరంగల్: వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్‌లో నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి సహకారంతో ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి పి.నిర్మల తెలిపారు. కూరగాయల మార్కెట్‌లోని వ్యాపారులు, వినియోగదారులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్, మార్కెట్ ఏఎస్ రాజేందర్, సూపర్‌వైజర్లు మురళి, శ్రీనునాయక్, వ్యాపారులు బిట్ల కృష్ణ, బూర ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



కాశిబుగ్గ జంక్షన్ వద్ద నిరసన తెలుపుతున్న ఎరుకల సంఘం ప్రతినిధులు

కాశిబుగ్గ: ఎరుకల కులస్తుల సమగ్ర అభివృద్ధికి ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి, రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని ఎరుకల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతిరి రాజశేఖర్ ఆధ్వర్యంలో కాశిబుగ్గ జంక్షన్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు హాజరై మాట్లాడుతూ రాజ్యాంగం అమలైన నాటి నుంచి నేటి వరకూ ఆదివాసీ ఎరుకల జాతి అన్యాయానికి గురవుతోందని వాపోయారు. రాష్ట్రంలో 8 లక్షల జనాభా ఉన్నా ఎరుకల కులస్తులు.. విద్య, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక, సామాజిక, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ములుగు జిల్లా రామానుజపురంలో కాకతీయులు 800 ఏళ్ల క్రితం నిర్మించిన ఎరుకల నాంచారమ్మ దేవాలయాన్ని పునర్నిర్మించాలని లోకిని రాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటరు ఓని స్వర్ణలత, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓని సదానందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లకొండ ప్రభాకర్, పులిసేరు సారయ్య, దుక్యాల రాము, పల్లకొండ హరిబాబు, పులిశేరు వేణు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పూర్తిచేయాలి



మాట్లాడుతున్న ప్రొఫెసర్ వెంకటనారాయణ

వరంగల్: గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలోని లక్ష్మీపురం పండ్ల కూరగాయల మార్కెట్‌లో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ వెజ్ మార్కెట్ నిర్మాణాన్ని వెంటనే పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని తెలంగాణ రైతు సంఘం సలహాదారు ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ సూచించారు. వరంగల్ అబ్బనికుంటలోని తెలంగాణ రైతు సంఘం భవనంలో శనివారం ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కెట్‌లో కనీస వసతులు లేకపోవడంతో వినియోగదారులు, రైతులు, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రూ.27కోట్ల వ్యయంతో చేపట్టిన మార్కెట్ అంచనాలు రూ.45 కోట్లకు చేరుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రైతు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమిడి శ్రీనివాస్, ఓదెల రాజయ్య, నాయకులు సోమరామమూర్తి, అంశాల్‌రెడ్డి, నాగేష్, ఎల్లయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'ఆయుర్వేద వాక్'



ఆయుర్వేద వాక్‌లో ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్, ప్రొఫెసర్లు

కాశిబుగ్గ: 9వ ఆయుర్వేద దినోత్సవంలో భాగంగా నగరంలో ఆయుర్వేద వాక్ శనివారం ఉత్సాహంగా సాగింది. లేబర్‌కాలనీలోని అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల నుంచి ఆయుర్వేద వైద్యులు, విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని ఆయుర్వేద బోధన వైద్యశాల వరకు వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనసూయ, ఆస్పత్రి సూపరింటిండెంట్ డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ ప్రపంచం మొత్తం ఆయుర్వేద వైద్యం వైపు చూస్తోందని అన్నారు. ఆయుర్వేద వైద్య గొప్పతనాన్ని వారు వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌కుమార్, వైద్యుడు జగన్మోహనచారి, ఆస్పత్రి డెవలప్‌మెంట్ మెంబర్ డాక్టర్ బాల్నె సాంబమూర్తి, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, వైద్యులు, వైద్య విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా వాల్మీకి మహర్షి రథోత్సవం



వాల్మీకి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

మడికొండ: మడికొండలో తొమ్మిది రోజులపాటు నిర్వహించిన వాల్మీకి నవరాత్రోత్సవాలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా ప్రత్యేక వాహనంతో రథోత్సవాన్ని అర్చకుల మంత్రోచ్చరణల మధ్య వాల్మీకి సంఘం పెద్దలు వైభవంగా నిర్వహించారు. ఈమేరకు రథోత్సవానికి ప్రజలు మంగళ హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం వాల్మీకి చిత్రపటాన్ని వాల్మీకి భవనం వద్దకు తిరిగి చేర్చారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం అధ్యక్షుడు బోగి లింగమూర్తి, బోగి కృష్ణమూర్తి, కంచనపల్లి వెంకటయ్య, నిగ్గుల వెంకటప్రసాద్, బోగి లింగయ్య, కుర్ల మోహన్, సాంబయ్య, నిగ్గుల రవి, మినుగు సతీష్, పెనుకుల రవి, డిపో రాజు, దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్సులు రెన్యువల్ చేసుకోవాలి

వరంగల్: నగరంలోని దుకాణ యాజమానులు ప్రతీఏడాది గడువులోగా తమ ట్రేడ్ లైసెన్సులు రెన్యువల్ చేసుకోవాలని బల్దియా ముఖ్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజారెడ్డి సూచించారు. 3వ డివిజన్‌లోని ఐశ్వర్య గార్డెన్‌కు సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ బకాయిలు రూ.1.50 లక్షలను శనివారం వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసినా, బకాయిలు చెల్లించకున్నా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

క్లుప్తంగా

నేడు ఓరుగల్లు జానపద స్వరాల జల్లు

హన్మకొండ కల్చరల్: వరంగల్ జేబీ కల్చరల్ సొసైటీ 25 వసంతాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఓరుగల్లు జానపద స్వరాలు ఆటపాటల జాతర -2024 కార్యక్రమాన్ని హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం నిర్వహించనున్నట్లు సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు జడల శివ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాకారులకు వరంగల్ శంకర్, దీకొండ సారంగపాణి స్మారకంగా కీర్తి పురస్కారాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

17న పూర్వ విద్యార్థుల సమావేశం

హన్మకొండ కల్చరల్: హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 1972 – 75 సంవత్సరంలో డిగ్రీ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల సమావేశాన్ని నవంబర్ 17న నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థులు మహ్మద్ సిరాజుద్దీన్, నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 99497 10085, 98494 32616 నంబర్లలో సంప్రదించాలని వారు కోరారు.

బాణసంచా దుకాణాలకు అనుమతి లేకుంటే కేసు

హసన్‌పర్తి: అనుమతి లేకుండా బాణసంచా దుకాణాలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని పోలీస్ ఇన్‌స్పెక్టర్ చేరాలు హెచ్చరించారు. ముందస్తుగా పోలీస్, ఇతర శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం టపాసుల దుకాణాలు నిర్వహించాలని పేర్కొన్నారు. అనుమతిలేని దుకాణాలను ప్రజలు గుర్తించి 100 డయల్ చేయాలని కోరారు.

గురుకులంలో వైద్య శిబిరం



మడికొండ: మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కడిపికొండ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సంతోష్ పాల్గొని విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అనంతరం వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.

'వాగ్దేవి'కి ఐఎస్ఓ గుర్తింపు



హన్మకొండ: హనుమకొండ నయీంనగర్‌లోని వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాలకు ఐఎస్ఓ 21001 – 2018 గుర్తింపు పొందింది. విద్యారంగంలో వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాల పాటిస్తున్న స్టాండర్డ్స్ గుర్తించిన హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫిక్ ప్రైవేట్ లిమిటెడ్.. ఐఎస్ఓ సర్టిఫికెట్‌ను ప్రదానం చేసింది. కళాశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ సీహెచ్ దేవేందర్‌రెడ్డికి ఆ సంస్థ ప్రతినిధి శివరామయ్య సర్టిఫికెట్ అందించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ వాహిణిదేవి, వైస్ ప్రిన్సిపాల్ హరీందర్ రెడ్డి పాల్గొన్నారు.

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



ఖిలా వరంగల్: ఫార్మసీ విద్యార్థులు చదువుపై దృష్టి సారించి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఫార్మసీ కళాశాల యూఎస్ఏ ప్రొఫెసర్ డాక్టర్ ఎరిన్ డ్రగ్, ప్రొఫెసర్ డాక్టర్ వెంకట కశ్యప్ సూచించారు. వరంగల్ ఉర్సు గుట్ట తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాలలో డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల అరుణ్, వైష్ణవి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఇంటర్ నేషనల్ కాన్ఫరెన్స్, క్లీనికల్ ఫార్మసీ అండ్ రెగ్యులేటరీ అఫైర్స్ అనే అంశంపై శనివారం అంతర్జాతీయ అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ రమ్యకృష్ణ, సురేందర్, బైకుంఠ, మాధవి, జోత్స్న, విద్యార్థులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి



కాజీపేట: రైల్వే రిటైర్డ్ కార్మికులకు మెరుగైన వైద్యం అందించడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.సంగమయ్య కోరారు. కాజీపేట రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో మూడో త్రైమాసిక సమావేశాన్ని శనివారం నిర్వహించారు. రైల్వే ఆస్పత్రిలో మహిళా వైద్యురాలిని నియమించాలని సభ్యులు ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించారు. సమావేశంలో సంఘం కార్యదర్శి కేవీ.రావు, కె.అయిలయ్య, బి.యాదయ్య, రాములు, వెంకటేశ్వర్లు, సురేంద్రనాథ్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

అంతర్జాతీయ గ్లోబల్ చాలెంజ్‌కు కిట్స్ విద్యార్థులు

హసన్‌పర్తి: అంతర్జాతీయ గ్లోబల్ చాలెంజ్‌కు కిట్స్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి తెలిపారు. ఇటీవల పంజాబ్ రాష్ట్రం చండీగఢ్‌లో జరిగిన నాసా స్పేస్ యాప్స్ చాలెంజ్ -2024లో కళాశాలకు చెందిన నిఖిల్ మధరవేణ, శ్రీకర్ శ్రీరామోజు, లక్ష్మీనిరూప్ పాపాని, గుర్మానిసింగ్ బజాజ్, హాసిని, హరిచరణ్, ఈషా, యశ్వంత్, సుహాస్, సహస్ర, మౌర్య, ప్రణతి పాల్గొని అంతర్జాతీయ గ్లోబల్ ఛాలెంజ్‌కు అర్హత సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఆ విద్యార్థులను టీ-వర్క్ సీఈఓ జోగిందర్ తనికెళ్ల అభినందించారు. అలాగే, కళాశాల చైర్మన్ కెప్టెన్ లక్ష్మీకాంతరావు, కోశాధికారి నారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి, ఏఓ డాక్టర్ రమేష్‌రెడ్డి, పీఆర్వో డాక్టర్ ప్రభాకరాచారి, తదితరులు సన్మానించారు.

ఆలయాల స్వాధీనం సరికాదు

కాశిబుగ్గ: కాశిబుగ్గలోని కాశీవిశ్వేశ్వర, రంగనాథస్వామి దేవాలయాలను దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకోవడం సరికాదని బీజేపీ నేత సముద్రాల పరమేశ్వర్ అన్నారు. కాంగ్రెస్ రాజకీయ నిరుద్యోగుల కోసమే ఈ రెండు ఆలయాలను ఎండోమెంట్ పేరుతో ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని ఆరోపించారు. ఈమేరకు ఆలయాల ఎదుట వారు శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ దాతలు, కాశిబుగ్గ వాసుల సహాయ సహకారాలతో ఆలయాలు అభివృద్ధి చెందుతున్న క్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు రాజకీయ కక్షతో వాటిని నాశనం చేసేందుకు ప్రభుత్వం పేరుతో స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. నాయకులు బాకం హరిశంకర్, కనుకుంట్ల రంజిత్, గడల కుమార్, ఆనంద్, ఎరుకల రఘునారెడ్డి, కోట సతీష్, సిద్దోజు శ్రీనివాస్, బొడ్డు రాకేష్, నాగరాజు, మురళీకృష్ణ, ప్రభాకర్, అజయ్, రాఘవ, సుభాష్ పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులకు మోక్షం కల్పించాలి

కాజీపేట: ప్రజాపాలన దరఖాస్తుల ఫలితాలు పేదలకు దక్కేలా చూడాలని కోరారు. ఈమేరకు కాజీపేట మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ గొడిశాల రవీందర్‌కు బీజేపీ కార్యకర్తలు శనివారం వినతిపత్రం అందజేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర నర్సింగ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏసీని కలిసి సమస్య తీవ్రతను వివరించారు. కార్యక్రమంలో 62వ డివిజన్ అధ్యక్షుడు భగవాన్‌దాస్ ఉపాధ్యాయ, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ.చాంద్ పాషా, గొర్రె రాజు, ఈసంపల్లి కరుణాకర్, రైతు ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నరకాసుర వధ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

ఖిలా వరంగల్: దీపావళి సందర్భంగా వరంగల్ ఉర్సు రంగలీల మైదానంలో ఈనెల 30న సాయంత్రం నిర్వహించనున్న నరకాసుర వధ కార్యక్రమ వాల్‌పోస్టర్లను మంత్రి సురేఖ, ఉత్సవ కమిటీ సభ్యులు శనివారం ఆవిష్కరించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, కార్పొరేటర్ మరుపల్లి రవి, ఉత్సవ కమిటీ సభ్యులు శ్యామలరావు, రామ్మూర్తి, గౌతం, కొమురెల్లి, ఆదిత్య, రాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయాలి

ఖిలా వరంగల్: ఆదివారం సాయంత్రం జరగనున్న పీడీఎస్‌యూ బహిరంగ సభను జయప్రదం చేయాలని పూర్వ విద్యార్థుల సంఘం రాష్ట కార్యదర్శి బండి కోటేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. సంఘం 50వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఖిలా వరంగల్ పడమరకోట జంక్షన్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధి రాచర్ల బాలరాజు అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో కోటేశ్వర్‌రావు మాట్లాడారు. పీడీఎస్‌యూ పోరాటాలకు చిహ్నంగా నూతనంగా నిర్మించిన స్తూపాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నలిగంటి విజయపాల్, ఐలయ్య, కృష్ణ, వేణు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులకు అభినందనలు

హసన్‌పర్తి: ఎంబీబీఎస్‌లో ప్రవేశం పొందిన విద్యార్థులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అభినందించారు. ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన చింత చరణ్, బైరాం, హర్షిణి, సింధూజను సుబేదారిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరికరాలు అందించారు. తల్లిదండ్రులను అభినందిస్తూ వారికి ఆర్థిక సాయం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువు పూర్తయ్యే వరకు విద్యార్థులకు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. నాయకులు పులి అనిల్‌కుమార్, బాబురావు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ కేడెట్లకు సన్మానం

కేయూ క్యాంపస్: ఈనెల 16నుంచి 25వ తేదీ వరకు సికింద్రాబాద్ మెహిదీపట్నంలోని గారిసన్ మైదానంలో ఐజీసీ ఆర్‌డీసీ క్యాంపు నిర్వహించారు. ఈ కాంపులో వరంగల్ గ్రూప్ నుంచి యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన 10మంది కేడెట్లు పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈమేరకు వారిని కళాశాలలో ప్రిన్సిపాల్ జ్యోతి, తదితరులు శనివారం అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ ఆర్మీ వింగ్ కమాండర్ లెఫ్టినెంట్ డాక్టర్ స్వామి పాల్గొన్నారు.

మెడికవర్ ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

కాజీపేట అర్బన్: హంటర్‌రోడ్డులోని మెడికవర్ ఆస్పత్రిలో అరుదైన తవి శస్త్ర చికిత్సను 77 ఏళ్ల జగదీశ్వర్‌కు నిర్వహించినట్లు కార్డియాలజిస్ట్ డాక్టర్ శరత్‌రెడ్డి తెలిపారు. ఆస్పత్రిలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శరత్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. జగదీశ్వర్ గుండె లయ సక్రమంగా లేకపోవడంతో తవి ప్రొటోకాల్ చికిత్స ద్వారా బైపాస్ అవసరం లేకుండా శస్త్ర చికిత్స నిర్వహించినట్లు వివరించారు. కార్యక్రమంలో వైద్యులు శ్రవణ్‌కుమార్, సృజన్, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

బాలుడి కిడ్నీలో 18ఎంఎం రాయి

హన్మకొండ చౌరస్తా: అమ్మ ఒడిలో ఒదిగిపోయి పాలుతాగే 14 నెలల బాలుడి మూత్ర పిండాల్లో 18ఎంఎం రాయిని హనుమకొండ వేయిస్తంభాల గుడి ఎదురుగా ఉన్న శ్రీశ్రీనివాస కిడ్నీ సెంటర్ వైద్యులు ఆపరేషన్ చేసి తొలగించారు. జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలం పుల్లూరు గ్రామానికి చెందిన సంధ్య, శివ దంపతుల కుమారుడు సుహాస్‌కు యూరాలజిస్టు డాక్టర్ రాంప్రసాద్‌రెడ్డి వైద్య పరీక్షలు చేసిన ఉచితంగా లేజర్ చికిత్స ద్వారా రాళ్లను తొలగించారు.

'రెనాల్డ్స్' విద్యార్థుల ప్రతిభ



ఖిలా వరంగల్: నాలెడ్జ్ అసెస్‌మెంట్ పరీక్షలో వరంగల్ శంభునిపేటలో రెనాల్డ్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈమేరకు పాఠశాల ఆవణలో ఆ విద్యార్థులకు ప్రిన్సిపాల్ శ్రీధర్ శనివారం ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో శ్రీధర్, శ్రీవిద్య, రాజేశ్వర్‌రెడ్డి, తిరుమలరెడ్డి, కిరణ్, ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పైడిపల్లిలో కార్డన్ సెర్చ్

వరంగల్: ఏనుమాముల పీఎస్ పరిధిలోని పైడిపల్లి గ్రామంలో ఏనుమాముల పోలీసుల ఆధ్వర్యంలో శనివారం రాత్రి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 5 వాహనాలను సీజ్ చేయడంతో పాటు అక్రమంగా నిల్వ చేసిన రూ.10 వేల విలువైన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు మామునూరు ఏసీపీ తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏనుమాముల ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్, పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఎస్సైలు శ్రీకాంత్, రాజు, నర్సింహరావు, మామునూర్ సిబ్బంది పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా హీనమైన నేరం

దేశాయిపేట: బాలబాలికలు, మహిళలపై జరుగుతున్న మానవ అక్రమ రవాణా, అవయవాల రవాణా ఒక హీనమైన నేరమని ఏహెచ్‌టీయూ పోలీసు ఇన్‌స్పెక్టర్ పి.వెంకన్న అన్నారు. వరంగల్‌లోని పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో వరంగల్ పోలీసు కమిషనరేట్‌లోని ఏహెచ్‌టీయూ విభాగం ఆధ్వర్యంలో బాలబాలికలు, మహిళలు, అవయవాల అక్రమ రవాణా, సైబర్ క్రైం, లైంగిక వేధింపులు, చైల్డ్ లేబర్, బాల్యవివాహాలు, 1098, 100, 1930 టోల్ ఫ్రీ నంబర్లపై శనివారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ వసుధ, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉమెన్ ఏఎస్సై భాగ్యలక్ష్మి, పీసీలు శ్రీనివాస్, రామారావు పాల్గొన్నారు.

కష్టజీవుల ఉద్యమ కెరటం ఓంకార్

వరంగల్: సమసమాజ స్థాపనకు మార్క్సిజమే ఏకైక మార్గమని, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతూ అసువులు బాసిన అమరజీవి మద్దికాయల ఓంకార్.. కష్టజీవుల ఉద్యమ కెరటం అని ఎంసీపీఐ(యూ) జిల్లా సహాయ కార్యదర్శి నర్రప్రతాప్, నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ కొనియాడారు. వర్గ సామాజిక పోరాటాల నిర్మాణమే ఆయనకు తామిచ్చే ఘన నివాళి అని అన్నారు. ఎంసీపీఐ(యూ) వ్యవస్థాపకుడు మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి పక్షోత్సవాల సందర్భంగా వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా నగర నాయకులు ఐతం నాగేష్, మాలి ప్రభాకర్, అప్పనపురి నర్సయ్య, నలవెల రవి, మల్లికార్జున్, గోవర్ధన్, ఐలయ్య పాల్గొన్నారు.